रजिस्ट्री सं. डी- २२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

[Price : Rs. 5=00 *Paise*
మూల్యము : రూ. 5=00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | १२ नवम्बार, २००७/३० असवीयुजा | खण्ड १४ |
| No. 1 | New Delhi | Monday | 12 November, 2007/30 Aashviuja | Vol. 14 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 12 నవంబర్, 2007/30 ఆశ్వీయుజ | సంపుటము 14 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 5th June, 2007/20 Adika Jaista, 1929 Sarvajith

The Translations in Telugu of the following Acts namely:-

(1) The Poisons Acts, 1919 (Act No. 12 of 1919); (2) The Maternity Benefit Act, 1961 (Act No. 53 of 1961); (3) The Contempts of Court Act, 1971 (Act No. 70 of 1971); (4) The Cable Television Networks Act, 1995 (Act No. 7 of 1995) and (5) The Technological Development Board Act, 1995 (Act No. 44 of 1995) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా:-

(1) విషముల చట్టము, 1919 (1919 లోని 12వ చట్టము); (2) ప్రసూతి ప్రయోజన చట్టము, 1961 (1961 లోని 53వ చట్టము); (3) న్యాయస్థాన ధిక్కార చట్టము, 1971 (1971 లోని 70వ చట్టము); (4) కేబులు టెలివిజన్ నెట్‌వర్కుల (క్రమబద్ధీకరణ) చట్టము, 1995 (1995 లోని 7వ చట్టము) మరియు (5) సాంకేతిక విజ్ఞానాభివృద్ధి బోర్డు చట్టము, 1995 (1995 లోని 44వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# విషముల చట్టము, 1919

## (1919 లోని 12వ చట్టము)

(3 సెప్టెంబరు, 1919)

**విషములను దిగుమతి చేయుటను, స్వాధీనమునందు కలిగియుండుటను మరియు విక్రయించుటను క్రమబద్ధం చేయు శాసనమును ఏకీకరించుటకును సవరించుటకును అయిన చట్టము.**

విషములను దిగుమతి చేయుటను, స్వాధీనమునందు కలిగియుండుటను మరియు విక్రయించుటను క్రమబద్ధము చేయు శాసనమును ఏకీకరించుట మరియు సవరించుట ఉపయుక్తమైనందున ఇందుమూలంగా ఈ క్రింది విధంగా శాసనము చేయడమైనది:—

సంగ్రహనామము మరియు విస్తరణ.

1. (1) ఈ చట్టాన్ని విషముల చట్టము, 1919 అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావద్భారత దేశానికి విస్తరించును:

అయితే, ఈ చట్టపు నిబంధనలు ఏదేని నిర్దిష్ట విషమును భారతదేశం లోనికి దిగుమతి చేయుటకు సంబంధించియున్నంతమేరకు తప్ప ఈ చట్టము జమ్మూ, కాశ్మీరు రాజ్యానికి వర్తించదు.

ఏదేని విషమును విక్రయించుటకై స్వాధీనమునందు కలిగియుండుటను మరియు విక్రయించుటను క్రమబద్ధం చేయుటకు రాజ్య ప్రభుత్వ అధికారము.

2. (1) రాజ్య ప్రభుత్వం తన పరిపాలన క్రింద గల రాజ్యక్షేత్రము నందంతటగాని అందలి ఏదేని భాగమునందుగాని ఏదేని నిర్దిష్ట విషమును టోకుగానైనను చిల్లరగానైనను విక్రయించుటకై స్వాధీనమునందు కలిగియుండుటను మరియు విక్రయించుటను నియమాల ద్వారా క్రమబద్ధం చేయవచ్చును.

(2) ప్రత్యేకించియు పైన చెప్పిన అధికారం యొక్క వ్యాపకతకు భంగం కలుగకుండను, అట్టి నియమాలలో ఈ క్రింది వాటి కొరకు నిబంధనలు చేయవచ్చును:—

(ఏ) ఏదేని నిర్దిష్ట విషమును టోకుగానైనను చిల్లరగానైనను విక్రయించుటకై స్వాధీనమునందు కలిగియుండుటకు లైసెన్సును మంజూరు చేయుట; అట్టి లైసెన్సులకు విధించవలసిన ఫీజు ఏదేని ఉన్నచో అట్టి ఫీజును నియతం చేయుట;

(బీ) ఏ ఏ వర్గములకు చెందిన వ్యక్తులకు మాత్రమే అట్టి లైసెన్సులు మంజూరు చేయవచ్చును;

(సీ) ఏదేని అట్టి విషమును ఏఏ వర్గములకు చెందిన వ్యక్తులకు మాత్రమే విక్రయించవచ్చును;

(డీ) ఏదేని అట్టి విషమును ఎవరేని ఒక వ్యక్తికి ఎంత గరిష్ట పరిమాణంలో విక్రయించవచ్చును;

(ఈ) ఏదేని అట్టి విషముల అమ్మకందారులు విక్రయ రిజిస్టర్లను నిర్వహించుట; మరియు రిజిస్టర్లలో నమోదు చేయవలసిన వివరాలు, మరియు వాటి తనిఖీ;

(ఎఫ్) అట్టి విషములను సురక్షితాభిరక్షలో ఉంచుట; మరియు విక్రయించుటకుగాని లేక విక్రయించుటక్కై స్వాధీనంలో కలిగియుండుటకుగాని ఏదేని అట్టి విషము ఉన్న పాత్రలు, ప్యాకేజీలు లేక కవర్లపై లేబుళ్లను పెట్టుట; మరియు

(జీ) ఎవరేని అట్టి అమ్మకందారు స్వాధీనంలో విక్రయం కొరకు ఉన్న ఏదేని అట్టి విషమును తనిఖీ చేయుట మరియు పరీక్ష చేయుట.

ఏదేని విషమును లైసెన్సు క్రింద తప్ప భారతదేశం లోనికి దిగుమతి చేసికొనుటను నిషేధించు అధికారము.

3. కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా ఏదేని నిర్దిష్ట విషమును, ఒక లైసెన్సు క్రింద మరియు లైసెన్సు షరతుల ప్రకారం తప్ప, భారతదేశంలోనికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిన ఏదేని కస్టమ్సు సరిహద్దుగుండా దిగుమతి చేయుటను నిషేధించవచ్చును మరియు లైసెన్సుల మంజూరీని నియమం చేయుట ద్వారా క్రమబద్ధం చేయవచ్చును.

కొన్ని ప్రాంతాల్లో ఏదేని విషమును స్వాధీనమునందు కలిగియుండుటను క్రమబద్ధం చేయుటకు అధికారము.

4. (1) ఏదేని స్థానిక ప్రాంతంలో ఏదేని నిర్దిష్ట విషమును స్వాధీనము నందు కలిగియుండుటపై నిర్బంధనలు విధించుట వాంఛనీయమగునంత తరచుగా ఆ విషం, హత్యచేయుట లేక పశువులకు విషము పెట్టుట ద్వారా దుశ్చేష్టచేయు నిమిత్తం ఉపయోగించబడుచున్నదని రాజ్య ప్రభుత్వానికి తోచినచో, రాజ్య ప్రభుత్వం అట్టి స్థానిక ప్రాంతంలో అట్టి నిర్దిష్ట విషమును స్వాధీనమునందు కలిగి యుండుటను నియమం చేయుట ద్వారా క్రమబద్ధం చేయవచ్చును;

(2) ఉపపరిచ్ఛేదం (1) క్రింద ఏదేని నియమమును చేయుటలో రాజ్య ప్రభుత్వం, ఆ నియమం యొక్క ఏదేని ఉల్లంఘన, ఒక సంవత్సరము దాక ఉండగల కాలావధికి కారావాసంతో లేక ఒక వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపదగియుండుననియు, ఏ విషమునకు సంబంధించి ఉల్లంఘన చేయబడిందో ఆ విషమును మరియు అది ఉన్న పాత్రలను, ప్యాకేజీలను లేక కవర్లను అధిహరణ చేయవలెననియు ఆదేశించవచ్చును.

నిర్దిష్ట విషములను గూర్చి పురోభావన.

5. ఈ చట్టము క్రింద చేసిన ఏదేని నియమంలో లేక జారీచేసిన అధిసూచనలో విషముగా నిర్దిష్టపరచిన ఏదేని పదార్థమును, ఈ చట్టము నిమిత్తం విషముగా భావించవలెను.

శాసనవిరుద్ధ దిగుమతి, మొదలగు వాటి కొరకు శాస్తి.

6. (1) ఏ వ్యక్తియైనను–

(ఏ) 2వ పరిచ్ఛేదం క్రింద చేసిన ఏదేని నియమమును ఉల్లంఘించి నచో, లేక

(బీ) ఏ విషమును దిగుమతి చేయుటపై 3వ పరిచ్ఛేదం క్రింద తత్సమయమున నిర్బంధన విధించబడిందో, ఆ విషమును కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిన కస్టమ్సు సరిహద్దుగుండా లైసెన్సు లేకుండ భారతదేశంలోనికి దిగుమతి చేసినచో, లేక

(సీ) ఏదేని విషమును దిగుమతి చేయుటకు 3వ పరిచ్ఛేదం క్రింద అతనికి మంజూరైన లైసెన్సు యొక్క ఏదేని షరతును ఉల్లంఘించినచో,

అతడు––

(i) మొదటి దోషస్థాపనక్కై, మూడు మాసాలదాక ఉండగల కాలావధికి కారావాసంతోను లేక అయిదువందల రూపాయలదాక ఉండగల జుర్మానాతోను లేక ఈ రెండింటితోను, మరియు

(ii) రెండవ లేక ఆ తదుపరి దోషస్థాపనక్కై, ఆరుమాసాల దాక ఉండగల కాలావధికి కారావాసంతోను లేక ఒక వేయి రూపాయలదాక ఉండగల జుర్మానాతోను లేక ఈ రెండింటితోను,

శిక్షింపబడవలెను·

(2) ఏ విషమునకు సంబంధించి ఈ పరిచ్ఛేదం క్రింద అపరాధం చేయబడినదో ఆ విషము మరియు అది ఉన్న పాత్రలు, ప్యాకేజీలు లేక కవర్లు, అధిహరణకు గురియగును·

7· (1) జిల్లా మేజిస్ట్రేటు, సబ్-డివిజినల్ మేజిస్ట్రేటు మరియు ప్రెసిడెన్సీ పట్టణంలో పోలీసు కమీషనరు ఈ చట్టమును లేక దాని క్రింద చేసిన ఏదేని నియమమును ఉల్లంఘించి ఏదేని విషము స్వాధీనమునందు ఉంచుకొనబడినదని లేక విక్రయించబడుచున్నదని, లేక ఈ చట్టము క్రింద అధిహరణకు గురికావలసిన ఏదేని విషము ఉంచబడినదని లేక దాచి ఉంచబడినదని విశ్వసించుటకు లేదా అనుమానించుటకు కారణమున్న ఏదేని స్థలమును సోదా చేయుటక్కై వారంటును జారీ చేయవచ్చును· సోదా వారంట్లు జారీచేయు అధికారము·

(2) వారంటు పంపబడిన వ్యక్తి, దాని ప్రకారం ఆ స్థలంలో ప్రవేశించి సోదా చేయవచ్చును; క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1898 లోని సోదా వారంట్లకు 1898 లోని 5· సంబంధించిన నిబంధనలు వీల్కైనంతమేరకు ఆ వారంటును అమలు జరుపుటకు వర్తించునట్లు భావించవలెను·

8· (1) ఇందు ఇంతకు పూర్వం ఒసగబడిన నియమాలు చేయు ఏదేని ఇతర నియమములు· అధికారానికి అదనంగా రాజ్య ప్రభుత్వం సాధారణంగా ఈ చట్ట ప్రయోజనాలను మరియు ఉద్దేశాలను నెరవేర్చుటక్కై నియమాలను చేయవచ్చును·

(2) నియమాలు చేయుటకు ఈ చట్టము ద్వారా ఒసగబడిన ప్రతియొక అధికారం, ఆ నియమాలను ముందుగా ప్రచురించిన తరువాతనే చేయవలెనను షరతుకు లోబడియుండును·

(3) కేంద్ర ప్రభుత్వం గాని రాజ్య ప్రభుత్వం గాని ఈ చట్టము క్రింద చేసిన నియమాలన్నిటిని రాజపత్రంలో ప్రచురించవలెను; అట్లు ప్రచురించిన మీదట ఈ చట్టము క్రింద శాసనము చేసియుండిన ఎట్లో అట్లు ప్రభావం కలిగి యుండును·

(4) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలయినంత శీఘ్రంగా, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తం ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమునను ఉంచవలెను· ఆ ముప్పది దినములు ఒకే అధివేశనంలోగాని, వరుసగా వచ్చు రెండు లేక అంతకు ఎక్కువ అధివేశనములలోగాని చేరియుండవచ్చును· మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు అధివేశనములకు

వెనువెంటనే వచ్చు అధివేశనం ముగియుటకు పూర్వమే ఆ నియమంలో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును చేయరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట, ఆ నియమం అట్టి మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావం కలిగియుండును. లేక సందర్భానుసారంగా ప్రభావరహితమ్మైయుండును; అయినప్పటికిని, ఏదేని అట్టి మార్పుగాని, రద్దుగాని అంతకుపూర్వం ఆ నియమం క్రింద చేసిన దేని శాసనమాన్యతక్కైనను భంగం కలిగించదు.

(5) ఈ చట్టము క్రింద రాజ్యప్రభుత్వం చేసిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వీలయినంత శీఘ్రంగా శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

వ్యావృత్తులు. 9. (1) ఈ చట్టములోగాని ఈ చట్టము క్రింద మంజూర్నైన ఏదేని ల్పైసెన్సులోగాని చేసిన నియమంలోగాని ఉన్నదేదియు ఎవరేని వైద్యవృత్తిదారు లేక పశువైద్యవృత్తిదారు తన వృత్తిని సదుద్దేశముతో నిర్వహించుటలో చేసిన దేనికిని విస్తరించదు లేక ఆటంకంకాదు.

(2) ఇందులో ఇంతకుపూర్వం ఏమి ఉన్నప్పటికిని, రాజ్య ప్రభుత్వం సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా అట్టి ఉత్తరువులో నిర్దిష్టపరచిన ఏదేని వాణిజ్య వస్తువుకు లేక ఏదేని రకమునకు చెందిన వాణిజ్య వస్తువులకు లేక అట్టి నిర్దిష్టపరచిన ప్రయోజనానికి ఉపయోగించెడు ఏదేని విషమునకు లేక ఏదేని రకమునకు చెందిన విషములకు, 3వ పరిచ్ఛేదం తప్ప ఈ చట్టములోని నిబంధనలు అన్ని లేక వాటిలో ఏవేని నిబంధనలు వర్తించవని భావించవలెనని ప్రఖ్యానించవచ్చును.

(3) ఈ చట్టము క్రింద నియమాలు చేయుటక్కై ఏదేని అధికారం ఒసగబడిన ప్రాధికారి, సాధారణ లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా, సాధారణంగా గాని ఆ ఉత్తరువులో నిర్దిష్టపరచిన ఏవేని విషములకు సంబంధించి గాని ఎవరేని వ్యక్తిని లేక ఏదేని వర్గమునకు చెందిన వ్యక్తులను పూర్తిగా గాని కొంతమేరకు గాని-

(ఏ) ఏవేని అట్టి నియమాల వర్తింపు నుండి మినహాయించవచ్చును లేక

(బీ) ఉపపరిచ్ఛేదం (1) ద్వారా నిబంధించిన మినహాయింపు పరిధి నుండి తొలగించవచ్చును.

10. రద్దు చేయబడినది.